

చంద్రబాబును కలిసిన తిరుమల వాసులు

తిరుమల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్ నారా చంద్రబాబు నాయుడును, సీఎం క్యాంప్ ఆఫీస్ నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును తిరుమల వాసులు స్వయంగా కలిసి వారి కష్టాలను వివరించారు. సీఎంను కలిసిన వారిలో శుద్ధల రాజు యాదవ్, డబ్బుకి శివషణ్ముగం ఉన్నారు.



స్వామీ... నీకిది.. భా ర / వ్య మా..

కేన్సర్ ఇన్‌స్టిట్యూట్‌పై నీలినీడలు / కేటాయించిన నిధుల్నీ మళ్లించే యత్నం

'టాటా స్వీకార్' చాలంటూ టిటిడి వాదన / వైద్య సేవల నుంచి క్రమేపీ తప్పుకునేందుకు కుట్ర

ప్రజాశక్తి- తిరుపతి

శ్రీవారి భక్తులు, యాత్రికుల సౌకర్యాల కల్పన తర్వాత అంతటి ప్రాధాన్యతను వైద్యం, విద్యకే ఇస్తున్నామంటూ ప్రగల్భాలు పలుకుతున్న తిరుమల తిరుపతి దేవస్థానం క్రమేపీ ఆ బాధ్యత నుంచి తప్పుకుంటోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే పేదల కార్పొరేట్ ఆస్పత్రిగా పేరుగాంచిన స్విమ్స్‌లో 'పే-క్లినిక్'తో వైద్యం అత్యంత ఖరీదుగా మారుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు తలపెట్టిన బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్‌కు దాదాపు 200 కోట్ల రూపాయలను టిటిడి కేటాయించినట్లు తెలుస్తోంది. భవన నిర్మాణ పనులనూ చేపట్టింది. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం, టిటిడి పాలకమండలి వద్దకు 'ఇప్పటికే టాటా సంస్థ సహకారంతో స్వీకార్ ఉంది. కదా..మళ్లీ క్యాన్సర్ రోగుల కోసం బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఎందుకు? ' అంటూ టిటిడికి భారం కూ! ' అంటూ అర్థాంతరంగా దాన్ని నిలిపివేసేందుకు సన్నాహాలు చేపట్టినట్లు తెలుస్తోంది. దీనిపై రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఐవి సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కమిటీ సైతం నివేదికను టిటిడి బోర్డుకు పంపినట్లు సమాచారం. ఈ కమిటీ సైతం ఇది భారమే ' అన్నట్లు నివేదించినట్లు తెలుస్తోంది. అయితే స్విమ్స్ పింక్ బస్సుల ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిరంతరాయంగా జరుగుతుండటం గమనార్హం.

టిటిడి సారథ్యంలో ఇప్పటికే స్విమ్స్, పద్మావతి, బర్డ్, ఆయుర్వేద ఆసుపత్రి, తిరుమలలోని అశ్విని ఆసుపత్రులను నిర్వహిస్తోంది. రాయలసీమతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని లక్షలాది మంది పేద రోగులు ఈ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యాన్ని ఉచితంగా పొందారు. అతితక్కువ ఫీజులతో కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ఘనత స్విమ్స్‌కే దక్కింది. ప్రాణదానం, బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని లాంటి పథకాల ద్వారా వేలాది మంది పేద రోగులకు ప్రాణభిక్ష పెట్టింది. అయితే ఎంతో 'సేవాతత్పరత, అంకితభావం'తో వాటి నిర్వహణను చూసిన తిరుమల తిరుపతి దేవస్థానం ఇటీవల నుంచి వాటిని భారంగా చూస్తుండటంపైనే తీవ్ర విమర్శలు ఎదుర్కొనాల్సి వస్తోంది. స్విమ్స్ నిర్వహణ వల్ల తమకు ఏడాదికి 100 కోట్ల పైనే నష్టం వస్తోందంటూ అధికారులు బహిరంగంగా వాపోతున్న పరిస్థితులు చూస్తుంటే ' వైద్యాన్నీ ఆదాయ వనరుగా ' మార్చేస్తున్నారన్న బాధ సగటు పేద రోగిలో వెల్లువెత్తుతోంది.



భారం అనడం భావ్యమా?

మానవాళికి పెనుభూతంగా మారిన కేన్సర్ వ్యాధిగ్రస్తుల్లో దేశంలోనే రెండో స్థానంలో తెలుగు ప్రజలు ఉన్నారని సర్వేలు బహిర్గతం చేస్తున్నాయి. వీటి నియంత్రణకు అటు ప్రభుత్వంతో పాటు అన్ని ప్రధాన ఆసుపత్రులూ కృషిచేస్తున్నాయి. రాయలసీమలోనే ఏకైక కార్పొరేట్ సూపర్‌స్పెషాలిటీగా పేరొందినస్విమ్స్‌లో కేన్సర్ రోగుల కోసం ప్రత్యేక సర్జికల్ అంకాలజీ, మెడికల్ అంకాలజీ, రేడియేషన్ అంకాలజీల ద్వారా నాణ్యమైన సేవల్ని అందిస్తోంది. దీన్ని విస్తరించాలని స్విమ్స్ భావించి టిటిడికి ప్రతిపాదించింది. దీనిపై గత ప్రభుత్వ హయాంలో బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీగా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసి మరింత మెరుగైన వైద్యాన్ని అందించేందుకు, దీనిపై మరిన్ని పరిశోధనలు చేసేందుకు సన్నద్ధమైంది. ఈ మేరకు టిటిడి యాజమాన్యం సైతం రూ 200 కోట్లను కేటాయించింది. అవసరమైన నిర్మాణాలనూ చేపట్టింది. అయితే ఇటీవలే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంతో పాటు, టిటిడి నూతన పాలకమండలి సైతం దీని ఏర్పాటుకు మోకాలడ్డుతోంది. ఇప్పటికే టాటా లాంటి సంస్థ ముందుకొచ్చి కేన్సర్ ఆసుపత్రిని నిర్వహిస్తున్నప్పుడు టిటిడి ఎందుకు ఆ భారమూ మోయాలంటూ తప్పుకుంటుండటం గమనార్హం.



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

నూతన సంవత్సర ఏర్పాట్లలో జిల్లా అధికార యంత్రాంగం తలమునకలయ్యింది. తిరుమలలో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేపట్టారు. కాణిపాకం, శ్రీకాళహస్తి ఆలయాలూ అందంగా ముస్తాబయ్యాయి. చర్చిలు, మసీదుల్లో నూతన సంవత్సర ప్రార్థనలు చేసుకునేందుకు సిద్ధమయ్యాయి. మంగళవారం రాత్రి 12 గంటల వరకూ మందు షాపులు బార్లా తెరచి ఉన్నాయి. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు నూతన సంవత్సర సంబరాలు ఎవరికీ ఇబ్బంది పెట్టకుండా సంతోషంగా జరుపుకోవాలని, ఎవరైనా తేడా వస్తే చర్యలు తప్పవని ముందే హెచ్చరించారు. అయినా అర్ధరాత్రి యువత ఆగడాలకు హద్దే లేకుండా పోయింది. కాలేజీ పిల్లలు రంగులు చల్లుకుని, బాణసంచా పేల్చి రోడ్లపైనే బండ్లు పెట్టి కేకులు కట్ చేసుకుని 2024కు వీడ్కోలు పలుకుతూ, 2025కు సంతోషంగా స్వాగతం పలికారు. స్వీటుషాపులు, బేకరీలు, ఫ్లవర్ బొకే షాపులు కిక్కిరిసాయి. పండ్ల బజార్లల్లోనూ అదే సందడి నెలకొంది. కలెక్టరు, ఎస్‌పిలు, టిటిడి ఛైర్మన్, ఈవోలను, ప్రజాప్రతినిధులను కలిసేందుకు డైరీలు, క్యాలెండర్లు, పండ్లు, బొకేలు పట్టుకుని వెళ్లేందుకు ఉద్యోగ కార్మికులు, సిబ్బంది, స్నేహితులు సిద్ధం చేసుకున్నారు.

కొత్త ఆలోచనలతో... సరికొత్త లక్ష్యాలతో... 2025కు ఆహ్వానం పలికేశాం... 2024లో తీపి చేదు జ్ఞాపకాలను సమీక్షించుకుంటూనే నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టాం.. గోడపై క్యాలెండర్లు, తేదీలు మారాయి... సోషల్ మీడియా అంతా 2025కు ఆహ్వానం పలుకుతూ రకరకాల పోస్టులు హల్‌చల్ చేస్తున్నాయి.. స్వేచ్ఛ, సామరస్యం, సమానత్వం ప్రజల నడుమ నెలకొని ఉన్నపుడే ఏ అభివృద్ధికైనా ప్రయోజనం, సుస్థిరత తోడవుతాయి.. ఆ దిశగా ప్రజలు మతోన్మాద పోకడలను పక్కనపెట్టి, లౌకికవాదానికి కట్టుబడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇక రాజకీయాల పరిస్థితికి వస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా నామినేటెడ్ పదవులు రాలేదన్న నిరాశ, కనీసం 2025లో అయినా ఇస్తారన్న ఆశతో ప్రథమ, ద్వితీయశ్రేణి నాయకులు ఉన్నారు. గ్రామాల్లో అయితే ఫ్లెక్సీలు ఆకాశమంత ఎత్తులో పెట్టేందుకు యువత పోటీ పడ్డారు. రానున్న రెండు మూడు నెలల్లో 'స్థానిక' ఎన్నికలు జరుగుతాయన్న చర్చ నడుస్తున్న నేపథ్యంలో పోటీ చేయాలనుకునేవారంతా పెద్దఎత్తున బ్యానర్లు వేయడమే గాకుండా, ఎంపిటీల చుట్టూ ప్రదక్షిణ చేసేందుకు సిద్ధమయ్యారు. సామాజిక పింఛన్లు తప్ప కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' పథకాలను అమలు చేయకపోవడంతో కనీసం సంక్రాంతికైనా మహిళలకు ఉచిత ప్రయాణం ప్రకటిస్తారా? అన్న ఆశతో ఉన్నారు. నిరుద్యోగులు ఉద్యోగం మాట అటుంచి, నిరుద్యోగ భృతి అయినా ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇక ప్రధాన ప్రతిపక్షమైన వైసిపి జనంలోకి 2025 నుండైనా వెళ్లేందుకు ప్రణాళికలు రచించుకుంటోంది.


శ్రీకాళహస్తిలో కరపత్రాల ప్రచారం

మత సామరస్యం నిలిపేందుకు 'వామపక్షాలు

బిజెపి తన మనువాద మతోన్మాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్లమెంట్ బయట, లోపల ఇష్టారాజ్యంగా ప్రేలాపనలు చేస్తున్న నేపథ్యంలో వామపక్షాలు మతసామరస్యం కాపాడే దిశగా ఏకమవుతున్నాయి. ముఖ్యంగా తిరుపతి వంటి ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంలో ఆర్‌ఎస్‌ఎస్ ముసుగులు ఎటువంటి మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా లౌకికవాదులు సైతం కలిసి రావాలని కోరుతున్నారు. ఆ దిశగా నూతన సంవత్సరంలోనూ మత సామరస్యాన్ని కాపాడేందుకు కరపత్రాలు పంచుతూ, సదస్సులు నిర్వహిస్తూ సమాయత్తం అవుతున్నాయి. యుద్ధాలు వద్దు, ప్రజలపై నిత్యావసర వస్తువుల భారాలు తగ్గించాలి, విద్యుత్ సంస్కరణలు వద్దు, మత రాజకీయాలకు ప్రజలు బలిచేయవద్దని డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాకుండా ప్రభుత్వ సంస్థలను కాపాడాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఖాళీలను భర్తీ చేయాలని, ఎన్నికల హామీలను నెరవేర్చాలని ప్రజానుకూల పాలన చేయాలని ఉద్యమాలు చేయనున్నాయి.

లౌకికతత్వంను కాపాడుకుందాం : సీపీఎం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

లౌకికతత్వం మత విశ్వాసాలకు వ్యతిరేకమంటూ పెడర్థాలు తీస్తున్న హిందుత్వ శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకుందామని సిపిఎం పిలుపునిచ్చింది. సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ వ్యాప్తంగా 'మనమంతా భారతీయులం..భరతమాత ముద్దుబిడ్డలం' కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, దాని ఆధీనంలో ఉండే వివిధ వ్యవస్థలు అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్ లాంటి హిందూత్వ శక్తులు మతసామరస్యాన్ని దెబ్బతీసి ఓట్ల రాజకీయం చేస్తున్నాయని మండిపడ్డారు. సమానత్వం, ఎదుగుదల కోసం ఆరాటపడుతున్న నిమ్న జాతులను మతోన్మాదాన్ని అస్త్రంగా వాడి అణచివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశం అనాదిగా లౌకిక దేశమనీ, హిందూ, ముస్లిం, క్రైస్తవులు భాయీ భాయీ అంటూ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటారని గుర్తు చేశారు. స్వేచ్ఛ, సామరస్యం, సమానత్వం, సౌభ్రాతృత్వంకు భంగం కలిగించే హిందూత్వ శక్తులపై కలిసికట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, వెలివేంద్రం, అన్వర్ బాషా, మణి తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ 'సి.టి. సర్జరీ'లో సంక్లిష్ట ఆపరేషన్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

స్విమ్స్ సిటీ సర్జరీ విభాగంలో సంక్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినట్లు ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం చిన్నతయారు గ్రామంలో వెల్లిగరం శ్యామల (44) డిసెంబర్10న స్విమ్స్ క్యాజువాలిటీలో అడ్మిట్ అయ్యింది. శ్వాస సరిగ్గా తీసుకోకపోవడం, గుండె సరిగ్గా పనిచేయకపోవడం వల్ల ఆపరేషన్ నిర్వహించేందుకు సిటి సర్జరీ విభాగంలో అడ్మిట్ చేసినట్లు తెలిపారు. స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్వి కుమార్ మాట్లాడుతూ ఇలాంటి సంక్లిష్ట ఆపరేషన్లు చేయడం అభినందనీయమని అన్నారు. సిటి సర్జరీ విభాగాధిపతి సత్యవతి మాట్లాడుతూ పేషంట్ శ్యామలకు గుండెలోని కవాటం దెబ్బతిని 18 ఏళ్ల క్రితం బెలూన్ ఆపరేషన్ జరిగిందన్నారు. రెండు నెలల నుంచి గుండెదడ, ఆయాసం ఎక్కువగా ఉండటం వల్ల పరీక్షలు నిర్వహించామన్నారు. ఆపరేషన్ జరిగిన రెండవ రోజు వెంటిలేటర్ నుండి తొలగించి మంగళవారం డిశ్చార్జి చేసినట్లు వెల్లడించారు.



ఒకరోజు ముందే పింఛన్ల కానుక

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నూతన సంవత్సరం సెలవు రోజు కావడంతో ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు తెలిపారు. 31వ డివిజన్ బొమ్మగుంటలోని ఎస్‌సిబి కాలనీలో మంగళవారం ఉదయం పింఛన్లను కమిషనర్ నారపురెడ్డి మౌర్య నేతృత్వంలో పంపిణీ చేశారు. తిరుపతిలో 18,907 మంది పెన్షనర్లకు 8కోట్ల 25లక్షలు నగదు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన రోజు నుంచి ప్రతి నెలా ఒకటవ తేదీనే పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నూతన సంవత్సర కానుకగా ఉగాది నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రభుత్వం అమలుకు నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్పోరేటర్లు సికె రేవతి, కల్పనా యాదవ్, వరికుంట్ల నారాయణ, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పాల్గొన్నారు.

రాస్-కృషి విజ్ఞాన కేంద్రం సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - రేణిగుంట

కరకంబాడిలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సందర్శించి, రైతుల కోసం చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, తిరుపతి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డాక్టర్ ఎన్.షేక్ మారీ, ఎస్.వెంకటరత్నం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు వ్యవసాయ సాగు ఖర్చును తగ్గించి, ఆదాయాన్ని రెట్టింపు చేయడంలో రాస్ కెవికె ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. అక్కడ ప్రదర్శించిన పట్టు పరిశ్రమ, ఉద్యాన పంటలు, కడక్నాథ్ పెరటి కోళ్ళు, చిరుధాన్యాల ఉత్పత్తులు, ప్రకతి వ్యవసాయ ఉత్పత్తులు వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు ఆచరించటం అభినందనీయం అన్నారు.

అగస్తీశ్వరాలయానికి మహర్దశ : ఈవో

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

తొట్టంబేడు మండలం పెద్దకన్నలిలో వెలసిన అగస్తీశ్వరాలయానికి మహర్దశ తీసుకొస్తామని శ్రీకాళహస్తీశ్వరాలయ ఈవో బాపిరెడ్డి హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధాలయమైన అగస్తీశ్వరాలయాన్ని మంగళవారం ఈవో పరిశీలించారు. ఆలయ పైకప్పు లీకేజీని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో వంటశాల, మరుగుదొడ్లు, మూత్రశాలలను, స్నానపు గదులను నిర్మిస్తామని చెప్పారు. ఆలయ పరిసర ప్రాంతంలో ఉన్న ఆక్రమణలు తొలగించి రూ.40 లక్షలతో ఆలయానికి అనుబంధంగా కళ్యాణ మండపాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ నేత కన్నలి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల సమస్యలు పట్టించుకోరా : ఎంపి



జడ్‌పి సమావేశంలో ఎంపి గురుమూర్తి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

గురుకుల పాఠశాలల సమస్యలను పట్టించుకోరా' అని ఎంపి మద్దిల గురుమూర్తి ప్రశ్నించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గొంతు నొక్కితే ప్రజాస్వామ్య వ్యవస్థకే చేటు అని అన్నారు. మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్‌పి సర్వసభ్య సమావేశంలో ఎంపి మాట్లాడారు. శ్రీకాళహస్తి, సత్యవేడు, తిరుపతి నియోజకవర్గాల్లోని గురుకుల పాఠశాలల్లో సమస్యలను గుర్తించేందుకు ఎన్నిసార్లు తనిఖీలు చేశారని ప్రశ్నించారు. ఎన్ని నిధులు ఖర్చు చేశారని నిలదీశారు. తిరుపతి డిఇఒ కుమార్ స్పందిస్తూ కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులకు వైద్యం అందించామన్నారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే హాస్టళ్లలో వారానికి ఒకసారి కూరగాయలు కొనుగోలు చేయడం వల్ల చెడిపోతున్నాయని, అలాకాకుండా ఏరోజుకారోజు తీసుకోవాలని ఎంపి సూచించారు. సత్యవేడులో ఒక దఫా, అదే నియోజకవర్గంలోని బీఎన్ కండ్రిగలో రెండు దఫాలు విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని ఎంపీ సభ దృష్టికి తీసుకెళ్లారు.

వర్సిటీలో పులి కదలికలపై ప్రత్యేక నిఘా


ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పదే పదే తిరుగుతున్న చిరుత కదలికల గుర్తింపు కొరకు అనుమానాస్పద ప్రాంతాలలో దాదాపు 10 ప్రత్యేక కెమెరాలను అమర్చినట్లు ఫారెస్ట్ అధికారులు డి.ఎఫ్.ఓ, ఎఫ్.ఆర్.ఓ లు తెలిపారు. ఈ కెమెరాలు రాత్రి సమయం కూడా పనిచేస్తూ, కదలికలు వచ్చిన వెంటనే రికార్డ్ చేస్తాయని వారు తెలిపారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు అభ్యర్థన మేరకు ఎస్వీ యూనివర్సిటీలో ప్రత్యేక నిఘాని ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుత తనకన్నా చిన్న సైజు కలిగిన కుక్కలను, జింకలను, ఆవులు, గేదెలు ఆహారంగా తీసుకెళుతుందన్నారు. ఈ సందర్భంగా వారు కొన్ని సూచనలు చేస్తూ విద్యార్థినీ, విద్యార్థులు, వర్సిటీలో పని చేసేవారు రాత్రి 8 నుంచి ఉదయం 6:30 వరకు వర్సిటీలో తిరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా క్యాంటీన్, హాస్టల్స్ లో వచ్చే ఆహార వ్యర్థ పదార్థాలు, వాకర్స్ అందించే ఆహార పదార్థాలు కుక్కలు వర్సిటీలోనే సంతతిని అభివద్ధి చేసుకుంటాయన్నారు. దీనిని నిరోధించాలన్నారు. వర్సిటీకి అడవి దగ్గరగా ఉండటంవల్ల ఇక్కడ నివాసం ఉండేవారు ఆవులు, గొర్రెలు, బర్రెలు, మేకలు, కోళ్లు, కుక్కలు తదితర డొమెస్టిక్ అనిమల్స్ పెంచుకోవద్దన్నారు.



విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై... 7నుంచి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి - తిరుపతి సిటి



విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై జనవరి 7 నుంచి ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఎస్‌పిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు ఓ ప్రకటనలో తెలిపారు. 7, 8, 10 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 7, 8 తేదీల్లో విజయవాడలోని 'ఎ' కన్వెన్షన్ సెంటర్‌లోనూ, 10న కర్నూలులోని రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి కార్యాలయంలోనూ ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. మూడు రోజుల్లోనూ ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ నేరుగానూ, తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వినియోగదారులు, అభ్యంతరదారులు తమ సూచనలు, అభ్యంతరాలను వెల్లడించవచ్చని తెలిపారు. ఎపిఇఆర్సి ఛైర్మన్ (ఇన్చార్జ్) ఠాకూర్ రామ్ సింగ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా అభ్యంతరదారులు తమకు సమీపంలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయాల నుంచిగానీ, లేదా డివిజనల్ కార్యాలయాల నుంచి గానీ పాల్గొని, టారిఫ్ ప్రతిపాదనలపై సూచనలు/ అభ్యంతరాలు/ అభిప్రాయాలను తెలియజేయవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇండస్ట్రియల్ ఏరియా పరిశుభ్రంగా ఉంచాలి : కమిషనర్

తిరుపతి టౌన్ : నగరంలోని ఆటోనగర్‌కు పక్కన ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దుకాణదారులను నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. మంగళవారం ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా, జీవకోన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు, రోడ్ల గుంతలు పూడ్చే విధానాన్ని ఆరోగ్యశాఖ, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో రోడ్లపై పక్కన ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు, టైర్లు పడేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీఐఐసీ వారికి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. యూజర్ ఛార్జీలు చెల్లిస్తే తాము పారిశుధ్య పనులు చేయడం జరుగుతుందన్నారు. నగరంలో 895 గుంతలను గుర్తించి, పూడిక పనులు చేస్తున్నామన్నారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ అన్నా అనిత, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. రమణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ఉన్నారు

టీచర్ మంగమ్మ సేవలు మరువలేనిది : యుటిఎఫ్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ ఉపాధ్యాయుల సేవలు మరువలేమని, టీచర్ మంగమ్మ విద్యార్థుల భవిష్యత్ ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు శ్రమించారని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. సర్వేపల్లి రాధాక్రిష్ణన్ నగర పాలక ఉన్నత పాఠశాలలో సుదీర్ఘ కాలంగా ప్రధానోపాధ్యాయురాలుగా సేవలందించిన మంగమ్మను సత్కరించారు. జిల్లా కార్యదర్శి బండి మధుసూదన్ రెడ్డి, మండల గౌరవ అధ్యక్షురాలు వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఎస్.కే. బాష పాల్గొన్నారు.

భూసేకరణ, నిర్మాణ పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టు పనులు, తిరుపతి రేణిగుంట బైపాస్‌రోడ్డుకు సంబంధించి పలు భూసంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ సమస్యలపై కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జేసీ శుభం బన్సల్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, సూళ్ళూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీవోలు రామ్మోహన్, కిరణ్మయి, భానుప్రకాష్‌రెడ్డిలకు దిశానిర్దేశం చేశారు. కడప - రేణిగుంట, తిరుపతి - మదనపల్లి, రేణిగుంట - నాయుడుపేట ఆరు లైన్ల రహదారుల నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుంచి చెన్నయ్ వరకూ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనునలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.



తిరుపతిలో ఆధునీకరణ షాపును ప్రారంభిస్తున్న తమిళనాడు మంత్రి గాంధీ

'కోఆప్‌టెక్స్' ను లాభాల్లోకి తెచ్చాం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

గాంధీరోడ్డులో ఆధునీకరించిన కో ఆప్ టెక్స్ షోరూంను తమిళనాడు చేనేత, జౌళి శాఖ మంత్రి గాంధీ, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కలిసి ప్రారంభించారు. 40లక్షల రూపాయలతో ఇటీవల ఈ షోరూంను తమిళనాడు ప్రభుత్వం ఆధునీకరించింది. షోరూంను ప్రారంభించి షాపులో ఉన్న వివిధ రకాల వస్త్రాల ను మంత్రి పరిశీలించారు. తమిళనాడులో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధికారం చేపట్టే నాటికి కో ఆప్ టెక్స్ ఎనిమిది కోట్ల నష్టాల్లో ఉన్నట్లు మంత్రి గాంధీ తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో షోరూం లను ఆధునీకరించడం, ఉద్యోగులకు శిక్షణ వంటి చర్యలతో ప్రస్తుతం ఏటా 15కోట్ల లాభం ఆర్జిస్తున్నట్లు ఆయన చెప్పారు. దేశవ్యాప్తంగా 150 కో ఆప్ టెక్స్ షోరూం లు ఉండగా ప్రస్తుతం 48వాటిని ఆధునీకరించినట్లు ఆయన వివరించారు. నాణ్యమైన చేనేత వస్త్రాలకే కాకుండా అందుబాటు ధరలకు కో ఆప్ టెక్స్ మారుపేరని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఏపి ప్రభుత్వం కూడా ఆప్కో చేనేత వస్త్రాలకు ప్రసిద్ధని ఆయన చెబుతూ చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, కార్పోరేటర్ పొన్నాల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

జీవి కృష్ణారెడ్డి అందరికీ ఆదర్శం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

టిటిడి ఈఈ జీవి కష్ణారెడ్డి సేవలు అందరికీ ఆదర్శమని సూపరింటెండెంట్ ఇంజనీర్ మనోహర్ తెలిపారు. టిటిడి పరిపాలన భవనంలో ఉద్యోగ విరమణ సభను పెద్ద ఎత్తున టిటిడి నిర్వహించింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపరింటెండెంట్ ఇంజనీర్ మనోహర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36 సంవత్సరాల పాటు శ్రీవేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో క్రమశిక్షణతో, నిబద్ధతకు మారు పేరుగా మానవీయ విలువల్ని అలవర్చి, సేవాదక్పథాన్ని పెంపొందించి, మంచి పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన తాను 1989లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా టిటిడి సంస్థలో చేరానన్నారు. టిటిడి వంటి ధార్మిక సంస్థలో విధులు నిర్వహించడం చాలా సంతప్తినిచ్చిందని తెలిపారు. తిరుమల నుంచి కాశి వరకు, కన్యాకుమారి ,ఢిల్లీ తదితర ప్రాంతాలలో ఎంతో నిబద్ధత పని చేశానని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహమూర్తి పాల్గొన్నారు.



అక్రిడేషన్ కార్డుల గడువు పొడిగింపు : కలెక్టర్

తిరుపతి టౌన్ : జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని రెండు నెలలు పాటు జనవరి 1, 2025 నుండి రెండు నెలల పాటు ఫిబ్రవరి 28 వరకు పొడిగించనున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఆదేశాలు జారీ చేశారని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం డిసెంబర్ 31 వరకు అక్రిడిటేషన్ కలిగిన వారికి మాత్రమే పొడిగింపు సౌకర్యం ఉంటుందని తెలిపారు.

సామాజిక సేవను అలవరుచుకోవాలి..

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ప్రాథమిక విద్య నుంచే విద్యార్థులు మంచి విద్యతో పాటు సామాజిక సేవను అలవర్చుకొని ముందుకు సాగాలని భాకరాపేట సాయిరాం స్కూలు కరస్పాండెంట్ ఎనమల జనార్ధనరెడ్డి విద్యార్థులకు ఉద్బోధించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించి, పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన పెంచుకునేందుకు ఇరవై నాలుగు సంవత్సరాలుగా ప్రతి ఏటా డిసెంబరు 31న ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించడంతో పాటుగా ఆధ్యాత్మికత పెంపునకు విద్యార్థులను క్రమశిక్షణ, కష్టపడే తత్వం అలవర్చుకునేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణతతో ప్రతి ఏటా మండలంలో ప్రథమ స్థానంలో నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొనకా దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : కొత్త సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వచ్ఛ ఆంధ్ర మాజీ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ ఆకాంక్షించారు. గూడూరు పట్టణంలోని కర్నాల వీధిలో ఉన్న ప్రముఖ పారిశ్రామిక వేత్త , ఎన్ఎంయు గూడూరు డిపో గౌరవాధ్యక్షులు పొనకా శివకుమార్ రెడ్డి నివాసానికి నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు చేరుకున్నారు. పొనకా శివకుమార్ రెడ్డి, దేవసేనమ్మలను వారు కలిసి పూలమాలలు, బొకేలు అందజేసి శాలువాలు కప్పి సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.స్వచ్ఛ ఆంధ్ర సంస్థ మాజీ ఛైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ సైతం యూనియన్ నాయకులు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు బాష, జోనల్ ఛైర్మన్ శ్రీనివాసులు, గౌస్, సంధాని, రఘు, క్రిష్ణ, బాబు, పోలయ్య పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వరదయ్యపాలెం : మండల విద్యాశాఖ కార్యాలయం లో 2025 సంవత్సర యుటిఎఫ్ క్యాలెండర్ , డైరీని ఆ సంఘం నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి సరస్వతి, సిఆర్‌సి ప్రధానోపాధ్యాయులు వెంకటరమణయ్య అతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేసి ఉపాధ్యాయులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు శశి కుమార్ , ప్రధాన కార్యదర్శి సురేష్ భగవాన్, జిల్లా కౌన్సిలర్లు రుష్యేంద్ర బాబు, వెంకటయ్య, రాజమోహన్ బాబు , కొండలరావు, రాజు, శాంతా, రాధా రాణి, తిరుపతి నాయుడు, శ్రీనివాసులు, గోవిందరావు, అప్పారావు, ఉపేంద్ర, తాతబాబు, మురళీకృష్ణ, సుబ్రహ్మణ్యం, వెంకటనాయుడు పాల్గొన్నారు.

వేడుకలు శాంతియుతంగా నిర్వహించాలి: ఎస్ఐ

ప్రజాశక్తి -దొరవారిసత్రం : నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా నిర్వహించాలని దొరవారి సత్రం ఎస్ఐ జి అజయ్ కుమార్ కోరారు. మండల ప్రజలకు మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని సోమవారం రాత్రి 7 గంటల నుంచి ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. వాహన సీజ్, లైసెన్స్ రద్దు వంటి చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, మద్యానికి దూరంగా ఉండి శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రమాదాల నివారణకు సహకరించండి : ఈఈ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతి నగరంలో అంతరాయం, ప్రమాదాల నివారణలో భాగంగా తిరుపతిలో కేబుల్స్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ ప్రొవైడర్స్ సహకరించాలని తిరుపతి ఆపరేషన్ ఈఈ విన్నకోటి చంద్రశేఖర రావు సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలలో విపరీతంగా కట్టిన వివిధ వైర్లను తొలగించాలన్నారు. 15 రోజులో గడువుతో కూడిన నోటీసులు ఇచ్చామని, ప్రతి ఒక్కరూ విద్యుత్ స్తంభాలకు వున్న లైనులు, ట్రాన్స్‌ఫార్మర్ల మధ్య కేబుల్స్, నిరుపయోగంలో ఉన వైర్లను 15 రోజులో లోపల తొలగించాలని కోరారు. లేని పక్షంలో ఎలాంటి సమాచారం లేకుండా వైర్లను తొలగిస్తామని హెచ్చరించారు.

ముగిసిన ఎఫ్ఎల్ఎన్ శిక్షణ

ప్రజాశక్తి - రామచంద్రపురం: మండలంలోని సి రామాపురం సమీపంలో మేడ్జ్ స్కూల్ ఎఫ్ఎల్ఎన్ శిక్షణ మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆరు రోజులు పాటు శిక్షణ శిబిరంలో తిరుపతి, చిత్తూరు జిల్లా లోని 350 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ ఇచ్చారు. ఫౌండేషన్ లెటర్స్ న్యూమరసి లో భాగంగా స్కూల్ రెడినెస్ ప్రోగ్రాం అనే నూతన అంశాన్ని సమాజానికి ఉపాధ్యాయులు ఎలా పరిచయం చేయాలి? అనే అంశంపై శిక్షణా శిబిరంలో ఉపాధ్యాయులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే సమయంలో ఒక పండుగ వాతావరణంలో నిర్వహించే విధంగా డెమో చేసి చూపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఐదవ రోజు టిఎల్ఎం మేళాలో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరవ రోజు పుత్తూరు డివైఈవో ప్రభాకర్ రాజు పాల్గొని శిక్షణలో ఉపాధ్యాయుల ప్రగతిని నిశితంగా పరిశీలించి కొనియాడారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం ఎలా పెంచాలో సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే సరళ పద్ధతిలో బోధించి విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు మంచి బాట వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ పి శివ శంకరయ్య, అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వి మధు ఐఇ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, డైట్ లెక్చరర్ దేవ ప్రకాశం, కెఆర్పిలు, డిఆర్పీలు పాల్గొన్నారు.

హెల్మెట్‌తో ప్రాణ రక్షణ: డిఎస్‌పి


ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్: హెల్మెట్‌తో ప్రాణ రక్షణ లభిస్తుందని గూడూరు డిఎస్పీ రమణ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు బైపాస్ జంక్షన్ నుండి టవర్ క్లాక్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు శేఖర్ బాబు, కిషోర్ బాబు, శ్రీనివాస్ , ఎస్ఐలు పాల్గొన్నారు.

ఆలయ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని తాల్వాయిపాడులోని స్వయంభు శ్రీ వీరలయ్య స్వామి ఆలయానికి సంబంధించి సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం తహశీల్దారు ద్వారా రెడ్డి వారి సిబ్బంది టిడిపి నాయకులు సంచి కృష్ణయ్య, ఇతర నాయకులు ఆలయ పెద్దలు ఉత్సవ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు, పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

ఫైన్‌ఆర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్స్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - క్యాంపస్ : విద్యార్థులు చదువుతోపాటు తమలో నిగూఢంగా దాగిఉన్న వివిధ రకాల నైపుణ్యాలను వెలికితీసి చదువుల భారం, పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు కృషి చేయాలని అధ్యాపకులకు ఎస్వీయు ఇన్‌ఛార్జ్ విసి ఆచార్య సిహెచ్ అప్పారావు పిలుపు నిచ్చారు. చెన్నైలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన దక్షిణ భారత విశ్వవిద్యాలయాల సాంస్కృతిగా పోటీలలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తరపున పాల్గొన్న విద్యార్థినుల జట్టు అనేక అంశాలలో విజయం సాధించింది. ఈ సందర్భంగా ఫైన్ ఆర్ట్స్ విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన ఎస్వీయు విద్యార్థుల జట్టును విసి చాంబర్లో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విసి అప్పారావు మాట్లాడుతూ ఫైన్ ఆర్ట్స్‌లో ఓవరాల్ ఛాంపియన్ కావడం వర్సిటీకి గొప్ప గౌరవం అన్నారు. విజేతలను, టీమ్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటర్ వివేక్, ఆచార్య మురళీధర్ లను వారు అభినందించారు. వర్సిటీ కళాకారుల బృందం 11 అంశాలలో పతకాలు సాధించిందని వారు గుర్తు చేస్తూ, విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు ఎక్స్‌ట్రా కరికులంలలో భాగస్వామ్యం కావాలని తద్వారా విద్యార్థుల సమగ్రతకు బాటలు వేస్తుందన్నారు. విజయం సాధించిన బృందాన్ని మార్చి 2025 లో అమిటీ యూనివర్సిటీలో నిర్వహించే జాతీయ సాంస్కృతిక పోటీలకు పంపునున్నామని, అక్కడ కూడా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, సిడిసి డీన్ ఆచార్య చెంద్రాయుడు, ఊక రమేష్ బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పాకనాటి హరికృష్ణ, రంజిత్, పరిశోధకులు చింత చంద్ర ప్రకాష్, కళాకారుడు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

రెవెన్యూ సదస్సులో ప్రత్యేక అధికారిణి కెఎం రోజ్మండ్

ప్రజాశక్తి -రామచంద్రాపురం: గ్రామాలలో రెవెన్యూ సదస్సులో వచ్చిన రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే పరిష్క రించాలని ప్రత్యేక అధికారిణి కెఎం రోజ్మండ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని నిలువురాళ్ల కమ్మపల్లి లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు వినతులపై అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, రికార్డులు తనిఖీ చేసి బాధితు లకు వెంటనే న్యాయం చేయాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడానికి అధికారులు కృషి చేయాలన్నారు. తహశీల్దారు కే వెంకటరమణ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు భూ సమస్యలను రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరి స్తామ న్నారు. భూ సరిహద్దులు, భూముల వివరా లను ఆన్‌లైనులో నమోదు, భూమి సబ్ డివిజన్, ప్రభుత్వ భూముల ఆక్రమణల సమస్యలను రెవెన్యూ సదస్సులో పరిష్కరిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీ నారాయణ, వీఆర్వో వెంకట రమణ, స్థానిక నాయకులు కే శేఖర్, ఎల్ హరీష్, ఎల్ హేమంత్, మాజీ సర్పంచ్ మునిరత్నం నాయుడు, డి రద్దీస్ పాల్గొన్నారు.


స్వయంగా అర్జీలు స్వీకరిస్తున్న ప్రత్యేక అధికారిణి రోజ్మండ్

ఓజిలి: రెవెన్యూ గ్రామ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు ఎల్లం రాజు మధు శేఖర్ రాజు , కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, వెల్ల సుధాకర్ , వెంకీ యాదవ్ కోరారు. మండల పరిధిలోని చిల్లమానుచేను, పెద్దపరియ గ్రామాల్లో తహశీల్దారు పద్మావతి, ఆర్ఐ విజయ్ , మండల సర్వేయర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. గ్రామాల్లో భూ సంబంధిత, ఇతర రెవెన్యూ సమస్యలపై రెవెన్యూ సదస్సులలో వినతి పత్రాలను రెవెన్యూ అధికారులకు అందించారు.

పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలం అప్పలాయగుంట, కల్లూరు, జి హెచ్ పురంలో కలెక్టర్ డాక్టరు ఎస్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చేతుల మీదుగా ప్రత్యేక ప్రతిభావంతులు, వృద్ధులు, వితంతువులకు పింఛన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు చినబాబు, మండల అధ్యక్షులు జానా వెంకటయ్య, ధనుంజయ, నాయుడు, జిల్లా మహిళా నాయకురాలు లక్ష్మీ ప్రసన్న, హైమావతి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.


పుత్తూరులో

పిచ్చాటూరు: కారూరు గ్రామంలో చెరువు, శ్మశాన ఆక్రమణలను తొలగించాలని సిపిఎం నాయకులు రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. కారూరులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రామచంద్రారెడ్డి తహశీల్దారు రమేష్ బాబుకు వినతి పత్రాలు ఇస్తూ ఎన్నో ఏళ్లగా గ్రామంలోని శ్మశానానికి వెళ్లే దారిని కొందరు ఆక్రమించారని చెరువును ఆక్రమించి సాగు చేస్తున్నారని తక్షణమే తొలగించి గ్రామస్తులకు బాట సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని అనేక గ్రామాలలో కొందరు భూస్వాములు ధనవంతులు పేదల భూములను దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని వాటిని వెంటనే తొలగించి భూములు పేదలకు స్వాధీనం చేయాలని కోరారు. కొడింబేడు, గోవర్ధనగిరి గ్రామాలలో పట్టాదారులు గ్రామంలో లేరని వారు వలస వెళ్లడంతో వారు భూములను స్థానిక భూస్వాములు దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని తహశీల్దారు దృష్టికి తీసుకువచ్చారు. అలాంటి వారికి రెవెన్యూ అధికారులు సహకరించి దౌర్జన్య కారులపై చర్యలు తీసుకుని పట్టాదారులకు భూములు అప్పగించాలని కోరారు. స్పందించిన తహశీల్దారు భూముల ఆక్రమణపై చర్యలు తీసుకుంటా మని తెలిపారు.

కోట : కోట మండలంలోని ఉత్తమ నెల్లూరు గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు పొక్కాళి బాలాజీ శెట్టి ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి కోట తహశీల్దారు కే జె జె రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరు అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మధులత, మండల సర్వేయర్ గోపిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు జంగిటి వెంకట కృష్ణయ్య, ప్రసాద్, తదితర రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెళ్లకూరు: మండలంలోని తాల్వాయిపాడు గ్రామంలో తహశీల్దారు ద్వారకానాథ్ రెడ్డి మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రెసిడెంట్ సంచి కృష్ణయ్య, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు సొసైటీ ప్రెసిడెంట్ ప్రసాద్ నాయుడు, నాయకులు బెన్నీ, కిలారి గోపి, వెంకటా చలపతి, జి శ్రీనివాసులు, కే బాలయ్య,జి రామకృష్ణ, ఆర్ఐ సంతోష్ బాయ్, ఏవో ప్రవీణ, వీఆర్ఓ లు రమేష్, కళ్యాణి, సర్వేయర్లు, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జీవిత భాగస్వామి పింఛనే..భార్యకు భరోసా

ప్రజాశక్తి -రామచంద్రాపురం: ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ తీసుకుంటున్న జీవిత భాగస్వామి భర్త చనిపోతే.. ఆ పింఛన్‌ను వితంతువైన భార్య పేరుకు మార్పు చేసి జీవిత భాగస్వామి కేటగిరి పింఛన్ అందజేసి ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తున్న గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మండల టిడిపి అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. మంగళవారం రాయలచెరువు పేటలో పింఛన్లను లబ్ధిదారులకు ఆయన అందించారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఆరు మండలాల పరిధిలో 42 నూతన జీవిత భాగస్వామి కేటగిరీ పింఛన్లు మంజూరయ్యాయని, రామచంద్రాపురం మండలంలో ఐదుగురు వితంతువులకు జీవిత భాగస్వామి పింఛన్లు మంజూర య్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిరంజీవి, టిడిపి నాయకులు నాగభూషణం, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని చెన్నూరులో తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి మంగళవారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యరమాపు హేమ కుమార్ రెడ్డి, అంకమ్మ, అల్లం కృష్ణయ్య, శ్రీనివాసులు , భాస్కర్ పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని నాలుగో వార్డులో ఎమ్మెల్యే సునీల్ కుమార్ పెన్షన్లను లబ్ధిదారులకు అందించారు. పలు సమస్యలు స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 16 కోట్ల 61 లక్షల 25 వేల రూపాయలు పెన్షన్ల ద్వారా అందిస్తున్నామని తెలిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చేవారు శాలువాలు బొకేలు తీసుకురావద్దని నోట్ బుక్స్, పెన్ను లు తీసుకొస్తే పేద విద్యార్థులకు అందిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు , నాయకులు బిల్లు చెంచురామయ్య చంద్రమౌళి, నరసింహులు నాయుడు, శ్రీధర్, రహీం ,మోహన్ , అల్లి బాష పాల్గొన్నారు.

హక్కులు కాలరాయడానికి సర్వే: మల్లెల వెంకట్రావు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): 90 లక్షలకు పైగా ఉన్న మాల జనాభా రిజర్వేషన్ల హక్కులను కాల రాయడానికి వర్గీకరణ పేరుతో సర్వేలు చేస్తున్నారని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు ఆరోపించారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధరహితంగా రాష్ట్ర ప్రభుత్వానికి అర్హత లేకున్నా సర్వేలు చేయించి మాల, మాదిగల జనాభా నిష్పత్తిని మార్పు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామ సచివాలయాలలో ఏర్పాటు చేసిన జాబితాలు ఇందుకు నిదర్శంగా నిలుస్తున్నాయన్నారు. 1992 ఇంద్రసహాని కేసు వాస్తవానికి బీసీలకు సంబంధించి అయినా, ఆ కేసును ఉదాహరణగా చూపించి 9 మంది సభ్యులతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పును కాదని ఆరు గురి సభ్యులతో కూడిన డివైచంద్ర చూడు ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ కోసం తీర్పు ఇచ్చిందన్నారు. వాస్తవానికి మాలల నిజమైన జనాభా నిష్పత్తి చేయాల్సింది సెన్సెస్ ఆఫ్ ఇండియా వారు అని, రాష్ట్ర ప్రభుత్వాలకు జనాభా గణాంకాల లెక్కింపు హక్కు లేదన్నారు. జనాభా నిష్పత్తిలో తక్కువగా ఉన్న మాదిగలకు ఎక్కువ రిజర్వేషన్లు కల్పినలో భాగంగానే మాలలలో ఉన్న నాలుగు కేటగిరిలను క్రిస్టియన్లుగా చూపి హక్కులను కాలరాయడానికి పథకం వేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ సర్వేను మూడు నెలలు పొడిగించాలని, మాలల జనాభా గణన ప్రభుత్వ ఏజెన్సీ ద్వారా మాత్రమే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మల్లారపు మధు, అజయ్ కుమార్, పూతలపట్టు ప్రభాకర్, గిరి, రమణ, కొండలరావు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ : స్థానిక బైరాగి పట్టెడలోని రెడ్డి సంఘం కార్యాలయంలో క్యాలెండర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని ఉన్న అన్ని కులాల సంబంధించిన తల్లిదండ్రులు లేని పిల్లలకు ఉచిత విద్య వసతి సదుపాయం కల్పి కల్పించడానికి ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం ముందుండి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ దండు ధర్మారెడ్డి యజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ అధినేతలు రెడ్డివారి శ్రీధర్ రెడ్డి, ఓం ప్రకాష్ రెడ్డి, కాంట్రాక్టర్ నమిలను ప్రసాదరెడ్డి అన్నమయ్య జిల్లా బిసి జనరల్ సెక్రెటరీ అనగానే రెడ్డప్ప ఈ కార్యక్రమంలో పాల్గొని అన్ని కులాలు కచ్చితంగా రెడ్డి నడుచుకుంటారని తెలిపారు. డాక్టర్ శ్రీనివాస్ విద్యావ్యవస్థను సంకటితం చేయడమే మా లక్ష్యం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా మన రెడ్డి సోదరులు ఈ ఆవిష్కరణలో పాల్గొన్నారు. రాజశేఖర్ రెడ్డి, జిజి రెడ్డి పాల్గొని పిల్లలకు అన్ని వసతులతో కూడిన సదుపాయాలు కల్పించి సమాజంలో ఇలా నడుచుకోవాలో నేర్పి నేర్పించాలని విద్యాసంస్థల అధినేతలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏపీ రెడ్డి సంఘం నాయకులు

ఎస్వీయూలో జాతీయ విద్యా విధానంపై సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని జనాభా విద్య, సోషియల్ వర్క్ విభాగంలో జాతీయ విద్యా విధానం 2020 ఆపర్చునిటీస్ అండ్ ఛాలెంజెస్ అనే అంశం మీద రెండు రోజుల సెమినార్ మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సుకు జనాభా విద్య విభాగం, సోషల్ వర్క్ విభాగం ఆచార్యులు టి చంద్రశేఖరయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపాల్ ఆచార్య సుధారాణి మాట్లాడుతూ ప్రస్తుత సమాజ పరిస్థితులకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ఎన్ఈపి 2020 తోడ్పడుతుందన్నారు. జాతీయ సదస్సు ఆవశ్యకతల గురించి పాపులేషన్ స్టడీస్ విభాగాధిపతి ఆచార్య సాయి సుజాత వివరించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన వైస్ ప్రిన్సిపల్ ఆచార్య భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వేదాల కాలం నుండే సమాజంలో మార్పులకు తగ్గట్టు విద్యా విధానంలో మార్పులు జరుగుతున్నాయన్నారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా ఎస్వీయూ సిడిసి డీన్ ఆచార్య చంద్రాయుడు మాట్లాడుతూ ఎన్ ఈ పి 2020 తో విద్యా వ్యవస్థలో మార్పులు, గ్లోబలైజేషన్‌కు తగ్గట్టుగా ఉన్నాయన్నారు. విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత మాట్లాడుతూ ఎన్ఈపి 2020 విద్యా విధానంలో సోషల్ వర్క్ పాత్ర చాలా ముఖ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగపు అధ్యాపకులు రీనా, కె.వి సునీల్ కుమార్, డి. కోదండరామిరెడ్డి, పార్థసారథి, శివప్ప, పరిశోధక విద్యార్థులు, విద్యార్థిని, విద్యార్థులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ముఖ్య అతిథులు

వైసిపి అక్రమాలపై విచారణ
టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వైసిపి అధికారంలో వున్న సమయంలో టిటిడిని తన సొంత ఎస్టేట్‌గా మార్చుకుని ఇష్టానుసారం అక్రమాలకు పాల్పడిందని, గత ప్రభుత్వ హయాంలో టిటిడిలో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ చేయిస్తామని టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023 జూన్ 13న టిటిడికి చెందిన కమాండ్ కంట్రోల్ రూమ్ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ శ్రీవారికి భక్తుల సమర్పించిన కొన్ని వస్తువులు అపహరించినట్లు సివిఅండ్ఎస్ఓట నివేదిక తయారు చేశారని, ఆ నివేదికలో అతనిపై అభియోగం గుర్తించినా చర్యలు తీసుకోకుండా శివశంకర్‌ను మాతృశాఖకు బదిలీ చేశారన్నారు. భక్తులు సమర్పించే కానుకల భద్రతపై బాధ్యతగా విధులు నిర్వర్తించాల్సిన అధికారులు అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా మాతృ శాఖకు బదిలీ చేయడం వెనుక ఎవరు ఉన్నారు?' అని ప్రశ్నించారు. దొంగలించిన నగదుతో ఆఫీసులో స్టేషనరీకి వాడామని రిపోర్టులో రాసి ఉన్నారన్నారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామికి భక్తులు భక్తితో సమర్పించే కానుకులకు జవాబు దారితనం గత ప్రభుత్వంలో లేకుండా పోయిందన్నారు. గత ఐదేళ్లలో ధార్మిక క్షేత్రంలో అన్ని దాపరికాలే అని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నింటిపై విచారణలు చేయిస్తామని తెలిపారు. పరకామణి ఉద్యోగి రవికుమార్ కుట్రకు ఈ కేసుకు సంబంధం వుందని భాను ప్రకాశ్ రెడ్డి సందేహం వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో నాయకులు జీవన్ రాయల్, అశోక్, సుబ్బు యాదవ్, శరత్, దీపక్ పాల్గొన్నారు.

మునిరత్నంరెడ్డి మృతికి సంతాపం

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్వీయు ఆంధ్రప్రదేశ్ విభాగానికి చెందిన ఆచార్య విశ్రాంత ఆచార్యులు ఎ.మునిరత్నంరెడ్డి మృతి పట్ల ఎం.బలరాంరెడ్డి మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ సందర్భంగా ఎస్వీయూ పూర్వపు ఉపకులపతి ఆచార్య పి. జయరాంరెడ్డి మాట్లా డుతూ దేశంలోనే ఆంత్రోపాలజీ సబ్జెక్టులో ఎంతో గొప్ప నిపుణు డైన, పరిశోధకుడైన ఆచార్య ఏ. మునిరత్నంరెడ్డి మృతి పట్ల యావత్ భారతదేశానికి తీరని లోటు అన్నారు. ఆయన ప్రతి వారం హైదరాబాద్, ఢిల్లీ, కలకత్తా, బాంబే, చెన్నై వంటి పలు నగరాలలోని స్టడీ సర్కి లలో ఆంధ్ర పాలసీ సబ్జెక్టును అనర్గళం గా బోధించారని వెల్లడించారు. ఆయన దగ్గర చదువుకున్న విద్యార్థులు ఐఎఎస్, ఐపిఎస్ ఆఫీసర్లుగా ఉన్నతంగా అంతర్జాతీ య స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించారన్నారు.

క్రైం న్యూస్

విహార యాత్రలో విషాదం
ఉబ్బలమడుగులో తమిళనాడు వాసి మృతి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ఉబ్బలమడుగు విహార యాత్రలో విషాద సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. విహాయ యాత్రకు వచ్చిన వ్యక్తుల్లో ఒకరు మృతి చెందారు. సిఐ తిమ్మయ్య , ఎస్ఐ విశ్వనాథనాయుడు కథనం మేరకు..తమిళనాడుకు చెందిన ఆరుగురు వ్యక్తులు ఉబ్బలమడుగుకు సోమవారం విహారయాత్రకు వచ్చారు. నీటిలో మునుగుతున్న సమయంలో ఓ వ్యక్తి దూకాడు. ఎంతకీ పైకి రాకపోవడంతో మిగిలిన వ్యక్తులు భయాందోళనకు గురయ్యారు. చివరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న సిఐ తిమ్మయ్య , ఎస్ఐ విశ్వనాథనాయుడు, ఫైర్, అటవీ సిబ్బంది కలిసి సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చేపట్టారు. నీటి గుంతలో వున్న రాళ్ల మధ్యలో చిక్కుకుని మృతి చెందిన వ్యక్తిని వెలికితీశారు. మృతుడు తమిళనాడుకు చెందిన ఎస్ఐ దానియేలు (18)గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంగ కాలువలో ద్విచక్రవాహనం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : తొట్టంబేడు మండలంలోని కొత్తకండ్రిగ గ్రామ సమీపంలో ఉన్న తెలుగుగంగ కాలువలో ఏపీ16 జె1916 నెంబరు గల ద్విచక్ర వాహనాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు. ద్విచక్రవాహనం వున్న స్థితిని బట్టి చాలా రోజులుగా నీటిలోనే ఉన్నట్లు అర్థమవుతోంది. అయితే ద్విచక్రవాహనం ప్రమాదవశాత్తు అక్కడే పడిందా..? లేక మరే ప్రాంతం నుంచైనా ఇక్కడ దాకా కొట్టుకొచ్చిందా..? అన్నది తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. గంగకాలువలో లభ్యమైన ద్విచక్రవాహనం గుంటూరు తాలూకాది కావడంతో ఏదైనా కేసు పూర్వాపరాలకు పనికొస్తుందన్న నేపథ్యంలో విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.



రక్తదానం చేస్తున్న దాతలు

ఘనంగా శంకర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అఖిల భారతీయ యాదవ మహా సభ రాష్ట్ర యువత అధ్యక్షులు శంకర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి నగర పరిధిలోని కపిలతీర్థం వద్ద ఆయన వ్యక్తిగత కార్యాలయంలో శంకర్ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి దాదాపు వంద మంది రక్తదానం చేశారు. ఈ రక్తాన్ని రుయాస్పత్రి హాస్పిటల్ రక్తనిధి కేంద్రానికి ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ రక్తదానం ఆపదలో ఉన్న వేరొకరి ప్రాణ దానం చేసేందుకు సహాయపడుతుందని, ఆడంబరాలకు వెళ్లకుండా సేవా కార్యక్రమాలకు ప్రాధాన్య మిచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, అవినాష్, సాయి, శ్రీను, చైతన్య, నితీష్, మెడికల్ ఆఫీసర్ హరిత, స్టాఫ్ నర్స్ మంజుల, ల్యాబ్ టెక్నీషియన్ రఘురాం చౌదరి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: క్రాక్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కాడా)తో భాగస్వామ్యం చేసుకుంది. క్రాక్ అకాడమీ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగమైన ఈ కార్యక్రమం, ఈ ప్రాంతం నుండి విద్యా ప్రతిభను గుర్తించడం, పెంపొందించడం లక్ష్యంగా భావించింది. 200 పాఠశాలలో, 25 వేల మంది పైగా విద్యార్థులు ఈ పోటీలకు హాజరు కాగా, సుమారు వంద మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా క్రాక్ అకాడమీ సీఈవో నీరజ్ కన్సల్ మాట్లాడుతూ ఈ పరివర్త నాత్మక కార్యక్రమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చేతులు కలపడం తమకు చాలా ఆనందంగా వుందన్నారు. క్రాక్ అకాడమీ వద్ద , విద్యార్థులకు సమాన అవకాశాలను అందించాలని తాము దృఢంగా విశ్వసిస్తున్నామని, ఈ మెగా టెస్ట్ ద్వారా, తాము యువత సామర్థ్యాన్ని గుర్తించి, వారి కలలను సాధించడానికి అవసరమైన వనరులతో వారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా సాగుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న దాతలు

ప్రజాశక్తి -కోట : కోట పట్టణంలోని అంకమ్మ ఆలయంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గూడ పాకల.సుబ్బారావు ఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం చేశారు. కోట మండలం శ్యామ సుందర పురానికి చెందిన నందం రాము, చైతన్య, సునీతమ్మ ఉభయదాతలుగా వ్యవహరించారు. దాతలకు ఆలయ కమిటీ నిర్వాహకులు పూల మాలలు, శాలువాలతో ఆలయ సత్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నందం మోహన్, బాలు, పోలేంద్ర, రాము, వెంకటేశ్వర్లు, చిరంజీవి, రామూర్తి, బాలాజీ, శరవన్, కృష్ణ, కోటయ్య, పవన్, రవివర్మ, సురేష్, చైతన్య పాల్గొన్నారు.

క్రీడలు దేశ వికాసానికి ప్రతీకలు

సౌత్ జోన్ సంస్కృత విద్యార్థుల క్రీడల ముగింపులో శాప్ ఛైర్మన్ రవి నాయుడు



ప్రజాశక్తి - క్యాంపస్ : క్రీడలు దేశ వికాసానికి ప్రతీకలు అని శాప్ ఛైర్మన్ రవి నాయుడు అన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో నాలుగు రోజులుగా సాగుతున్న సౌత్ జోన్ సంస్కృత విద్యార్థుల క్రీడా మహోత్సవం-2024 సమాపన సమారోహం మంగళవారం ఇండోర్ స్టేడియంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒరిస్సా విధానసభ స్పీకర్ సురమ పాడి, విశిష్టాతిథిగా శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు హాజరయ్యారు. ఒరిస్సా విధానసభ స్పీకర్ సురమపాడి మాట్లాడుతూ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సంస్కృతం అధ్యయనం చేసే విద్యార్థులకు క్రీడల్లోని ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి సౌత్ జోన్ సంస్కృత విద్యార్థుల క్రీడామహోత్సవం నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. విజయాన్ని ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యంగా పెట్టుకుని దాన్ని సాధించేందుకు అహర్నిశలు ప్రయత్నించాలని, విద్యార్థులు తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యం సాధించేందుకు నిరంతర ప్రయత్నం చెయ్యాలని వివరించారు. ఈ విశ్వవిద్యాలయం దేవభాష సంస్కృతాన్ని ప్రతి ఒక్కరికీ అందిస్తున్న పవిత్ర స్థానంగా అభివర్ణించారు. అన్ని శాస్త్రాలను ఇక్కడ అధ్యయనం చేయడం అత్యంత గౌరవమని వర్ణించారు. సంస్కృతం ఏ.ఐ, కోడింగ్ టెక్నాలజీలో ఎంతో ఉపకరిస్తుందని వివరించారు. సంస్కృత వ్యాకరణం క్రమబద్ధంగా, వైజ్ఞానికంగా నిర్మించారు, ఈ సంస్కృత భాష ఎప్పటికీ స్థిరంగా, భారతీయతను ముందుకు తీసుకెళ్లే భాషగా వర్ణించారు. విశిష్ట అతిథి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు మాట్లాడుతూ సంస్కృత విశ్వవిద్యాలయాల్లో ఇలాంటి క్రీడా మహోత్సవాన్ని నిర్వహించడం చాలా గొప్పవిషయమని అన్నారు. వివిధ రాష్ట్రాలలో సంస్కృత సంస్థల్లో అధ్యయనం చేస్తున్న విద్యార్థులు ఇక్కడికి రావడం ఆనందించదగ్గ విషయమని చెప్పారు. తాను కూడా తిరుపతి ఓరియంటల్ కళాశాలలో అధ్యయనం చేశానని విద్యాధ్యయన విద్యాలయాన్ని స్మరించానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలను ప్రోత్సహించడానికి క్రీడా వికాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒలిపింక్స్ విన్నర్స్ కి రూ.7కోట్లు, పాల్గొన్న క్రీడాకారులకు 20 లక్షలు చొప్పున ఆర్థిక ప్రోత్సాహంతో పాటు గ్రూప్ 1 ఉద్యోగం కూడా ఇచ్చి క్రీడలను ప్రోత్సహించడానికి పాలసీని ఆవిష్కరించిందన్నారు. జాతీయ స్థాయిలో క్రీడల్లో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులకు పోలీస్ డిపార్టుమెంటులో ఉద్యోగాలు ఇస్తారని వివరించారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రత్యేక శిక్షణకు శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ద్వారా శిక్షణ పొందడానికి కృషిచేస్తానని వివరించారు. విశ్వవిద్యాలయం ద్వారా డీపీఆర్ తయారు చేసి తమకు పంపితే విశ్వవిద్యాలయ క్రీడాంగణ అభివృద్ధికి కృషి చేస్తానని, సింథటిక్ ట్రాక్, మల్టీనేషనల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని వివరించారు. విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.యస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ క్రీడావిభాగం ద్వారా విశ్వవిద్యాలయంలో ఇటువంటి సౌత్ జోన్ సంస్కృత విద్యార్థుల క్రీడా మహోత్సవం నిర్వహించడం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని వివరించారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు విశ్వవిద్యాలయాభివృద్ధికి ఇచ్చిన హామీ ద్వారా విశ్వవిద్యాలయంలో మరిన్ని క్రీడాకారులకు ఉత్తమ సౌకర్యాలు లభిస్తాయని హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి చక్కటి స్పోర్ట్స్ మీట్ నిర్వహించిన క్రీడా సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కెవస్ సతీష, స్పోర్ట్స్ మీట్ కో-ఆర్డినేటర్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ వి.సేతురామ్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం 15 గోల్డ్ మెడల్స్, 03 సిల్వర్ మెడల్స్ తో ఛాంపియన్ గా నిలిచింది. అనంతరం వివిధ క్రీడల్లో విజేతలకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.జె.రమాశ్రీ, అకడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత శుక్ల, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ప్రొఫెసర్ ఎస్.దక్షిణామూర్తి శర్మ, క్రీడాసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ సతీష కె.యస్, స్పోర్ట్స్ మీట్ కో-ఆర్డినేటర్, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ వి.సేతురామ్, సభాసంచాలకులుగా ప్రొఫెసర్ సి.రంగనాధన్, విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ క్రీడాకారులు పాల్గొన్నారు.



కుక్కల బెడద

- ప్రమాదాల బారిన వాహన చోదకులు
- వీధుల్లో తిరగాలన్నా భయాందోళన

ప్రజాశక్తి- ఏర్పేడు: ఏర్పేడు మండలంలోని మడిబాక పంచాయతీ రాజుల కండ్రిగ ఎస్టీ కాలనీలో కుక్కలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. కుక్కల సంచారం వల్ల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. రాజులకండ్రిగ గ్రామ వీధుల్లో ఎక్కడపడితే అక్కడ గుంపులు గుంపులుగా కుక్కలు సంచరిస్తూ ఆ దారిన వెళ్లే వారిపై దాడులు చేస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో స్వేచ్ఛగా తిరగలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఎండి పుత్తూరు పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న వాణి గత శుక్రవారం సాయంత్రం కుక్కలు అడ్డు రావడంతో స్కూటీ నుండి కింద పడి ప్రమాదానికి గురై గాయపడింది. కుక్కల సంచారంపై పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సిమెంట్ రోడ్డుకు మహర్దశ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: కూటమి ప్రభుత్వ పాలనలో సిసి రోడ్లకు మహర్దశ లభించిందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. పిచ్చాటూరు ఇందిరా నగర్ కాలనీ హైవే ప్రిన్స్ ఆఫ్ పీస్ చర్చ్ నుండి అగ్రికల్చర్ ఆఫీసు రోడ్డు మీదుగా పిచ్చాటూరు ప్రధాన రహదారి వరకు 380 మీటర్లు 13.5 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవతో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రస్తుత క్లస్టర్ ఇన్‌ఛార్జి డి ఇళంగోవ రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామాల్లో ఇరిగేషన్, పంచాయతీరాజ్ తదిపర శాఖల నుంచి సిమెంట్ రోడ్ లు సంక్రాంతి కల్లా పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారున ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఇ తేజ ఇంజనీరింగ్ అసిస్టెంట్ చైతన్య ప్రియ నాయకులు చిన్న, ఢిల్లీ, ఏసు, మణికంఠ , శివ, సధ, రవి , గవస్కర్, వల్లారసు పాల్గొన్నారు



గంగా ప్రసాద్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

గంగా ప్రసాద్‌ను కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పిచ్చాటూరు: టిడిపి నాయకుడు, వ్యాపారవేత్త గంగా ప్రసాద్ ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి గజమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, ఆయకట్టు ఛైర్మన్ డి రవి, జయ చంద్ర నాయుడు సత్య వేడు,నాయకులు పాల్గొన్నారు.



పార్కు స్థలం ఆక్రమణ

- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరి పట్టణ పరిధిలోని ఎన్‌జిఓ కాలనీ పార్కుకు కేటాయించిన స్థలాన్ని కొంత మంది వ్యక్తులు ఆక్రమించారు. సర్వే నెంబరు150, 151లో దాదాపు 50 సెంట్లకు పైగా ఉన్న ఈ స్థలాన్ని ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పార్కుకు కేటాయించి నిధులు మంజూరు చేశారు. కాంట్రాక్టర్లు గత ప్రభుత్వం పనులు చేసేందుకు ముందుకు రాకపోవడంతో పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి. కొంతమంది ఆ ప్రాంత వాసులు అధికార పార్టీ అండదండలతో స్థలాన్ని ఆక్రమించి రేకుల షెడ్లు నిర్మించారని ఆప్రాంతాన్ని చెందిన మాజీ ఉప సర్పంచ్ నారి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు తామే స్వయంగా ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చినా అధికారపార్టీ అండదండలు మెండుగా ఉండడంతో ఆక్రమణదారునిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండానే వెను తిరగారన్నారు. ఇకనైనా మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణను తొలగించి పార్కు స్థలాన్ని పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉషోదయ వాకర్స్ అసోసియేషన్‌కు ఉత్తమ అవార్డులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు లభించిందని ఉషోదయ అసోసియేషన్ , వాకర్స్ గౌరవ అధ్యక్షులు కోనేటి రవిరాజు వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ మాధవ నాయుడు పేర్కొన్నారు. 2025 ఇంటర్నేషనల్ డైరెక్టరీ(2025)ని డిస్టిక్ 302 గవర్నర్ మాధవ నాయుడు, కోనేటి రవిరాజు పుత్తూరులో మంగళవారం ఆవిష్కరించారు. ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ కి చాలా అవార్డులు వచ్చాయని మెడికల్ క్యాంపు అవార్డు, ఉత్తమ సర్వీసు అవార్డు, బెస్ట్ అప్లికేషన్ అవార్డు ,బెస్ట్ కన్వీనర్ అవార్డులు వచ్చిన సందర్భంగా వాకర్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రసిడెంట్ బాబు, సెక్రటరీ రామ్మోహన్ వర్మ ,ట్రెజరర్ లోకనాథ నాయుడు, జాయింట్ సెక్రటరీ రమేష్ రాజు, చంద్రబాబురాజు , రోహిత్ వర్మ వెంకటేశ ,ప్రకాష్ పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ నాయకులు

అక్షరాలకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు

- రాష్ట్ర స్థాయి క్వాలిటీ ట్రైనింగ్‌లో తిరుపతి అత్యుత్తమం - ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు ఏఎంఓ ప్రశంస

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మార్కెట్లో ప్రముఖ కంపెనీల ఉత్పత్తుల అమ్మకాలకు సినీనటులు, క్రికెటర్లు కోట్లాది రూపాయలు తీసుకుని బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తే.. అక్షరాలతో విద్యార్థుల భవితకు బాటలు వేసే ప్రధానోపాధ్యాయులు, టీచర్లే అసలు సిసలైన బ్రాండ్ అంబాసిడర్లు అని ఏఎంఓ శివశంకర్ అన్నారు. రామచంద్రాపురం మండలం వెరిటాస్ సైనిక్ స్కూల్లో తిరుపతి, అన్నమయ్య, నెల్లూరు జిల్లాల ప్రధానోపాధ్యాయులకు ఆరు రోజులుగా నిర్వహిస్తున్న 6వ విడత లీడర్ షిప్ శిక్షణ మంగళవారం ముగిసింది. శిక్షణ పొందిన హెచ్‌ఎంలకు సర్టిఫికెట్లు అందించారు. మాస్టర్స్ ట్రైనర్లను, స్టేట్ అబ్జర్వర్లను, సేవలు అందించిన వైద్య సిబ్బంది, శిక్షణలో పాటలు, గేయాలతో అలరించిన వివిధ జిల్లాల హెడ్మాస్టర్లను ఏఎంఓ సన్మానించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మిగతా కేంద్రాల కంటే ఇక్కడ శిక్షణ, వసతుల పరంగా అన్నీ అత్యుత్తమంగా ఉన్నాయని అబ్జర్వర్లు కితాబిచ్చారన్నారు.



హెడ్ మాస్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

టీచర్లు, హెచ్‌ఎంలు మరింత సమర్థవంతంగా విద్యాబోధనతో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో బ్యాచ్‌ల వారీగా గత ఏడాది నుంచి శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. శిక్షణలో గ్రహించిన అంశాలతో అడ్మినిస్ట్రేషన్, మేనేజ్మెంట్, బోధనలో రాటుదేలి క్వాలిటీ ఎడ్యుకేషన్‌కు ప్రభుత్వ స్కూళ్లను కేరాఫ్ అడ్రస్ గా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ సారథి, ఎంఈఓ భాస్కర్, వెరిటాస్ డైరెక్టర్ సందీప్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మూడు జిల్లాల నుంచి 182 మంది హెచ్‌ఎంలు పాల్గొన్నారు.